కాంగ్రెస్‌తోనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

- ఇండియా కూటమి అభ్యర్థి జగతా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - చోడవరం: గ్రామాల్లో ఉపాధి వలసలు నివారణ, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు జాతీయ కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఇండియా కూటమి జాతీయ కాంగ్రెస్ పార్టీ చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి జగతా శ్రీనివాసరావు అన్నారు. నియోజకవర్గంలోని రోలుగుంట మండలంలో దిబ్బలపాలెం, అడ్డసారం గ్రామాలలో గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. అడ్డసారం గ్రామంలో ఉపాధి కూలీలను కలిసి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. అలాగే గ్రామాల్లో ఉపాధి వలసలు నివారించాలన్నా, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగాలన్నా, మహిళా సాధికారిత సాధించాలన్నా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యం అని జగతా శ్రీనివాస్ అన్నారు.

కూటమి అభ్యర్థి కొణతాల రామకృష్ణను గెలిపించాలి

విశాలాంధ్ర - కశింకోట: మండలంలోని పరవాడపాలెం, విస్సన్నపేట, బయ్యవరం, జమాదుల పాలెం గ్రామాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణను గెలిపించాలని కూటమి నాయకులు గురువారం ఇంటింటికి ప్రచారం చేశారు. గాజు గ్లాస్‌పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో రామకృష్ణను గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, మహిళలకు ఉచిత బస్సు సదుపాయం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, వృద్ధులకు పెన్షన్ 4000 రూపాయలు పెంచడం జరుగుతుందని, టీడీపీ ప్రకటించిన పలు పథకాలపై ప్రజలకు వివరించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వస్తే రాష్ట్ర ప్రజలను అప్పులలో ముంచడం తప్ప అభివృద్ధి జరగడం ఉండదని అన్నారు. మీ అమూల్యమైన ఓటును గాజు గ్లాస్‌పై ఓటు వేసి రామకృష్ణను, అలాగే కమలం పువ్వుపై ఓటు వేసి సీఎం రమేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించండి

- ఇంటింటా ప్రచారంలో నేతల విజ్ఞప్తి

విశాలాంధ్ర - పరవాడ: పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబును, అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని పరవాడ టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు వియ్యపు చిన్న అన్నారు. రావాడ పంచాయతీ పరిధి జల్లెలపాలెంలో గురువారం కూటమి నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా చిన్నా కొందరు కూటమి నేతలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి మేనిఫెస్టోలోని పంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలు పంచారు. గాజుగ్లాసుపై ఓటేసి ఎమ్మెల్యేగా పంచకర్ల రమేష్‌బాబుని, కమలం గుర్తుపై ఓటేసి ఎంపీగా సీఎం రమేష్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ మోటూరు హరిబాబు, నాయకులు మోటూరు కాశీ, మేడిశెట్టి సోమునాయుడు, మేడిశెట్టి అప్పలనాయుడు, మేడిశెట్టి అప్పలనరస, మేడిశెట్టి జ్యోతి, తోట రాము, తోట సత్తిబాబు, మేడిశెట్టి సూరిబాబు, కావలి నాగేంద్ర, మోటూరు జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థి భరత్ కుమార్‌ని గెలిపించాలి

విశాలాంధ్ర - కశింకోట: మండలంలోని జమాదులపాలెం గ్రామంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని బుధవారం రాత్రి వైసీపీ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 5 సంవత్సరాలు కాలంలో, దేశంలో ఏ రాష్ట్రంలో చెయ్యలేని అభివృద్ధి పనులు, పథకాలు, సచివాలయాలు, వాలంటీర్లు, వంటి ఎన్నో వ్యవస్థలను తీసుకువచ్చి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సేవలు చేశారని అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే మళ్లీ 10 సంవత్సరాలు వెనక్కి వెళ్లినట్టేనని, రాష్ట్ర ప్రజలను మోసం చేసి అధికారంలో రావాలని చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరింత అభివృద్ధి చెందాలంటే మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను, పథకాలను గుర్తుంచుకొని అనకాపల్లి శాసనసభ్యుడిగా మలసాల భరత్ కుమార్‌ను, పార్లమెంట్ సభ్యుడిగా బూడి ముత్యాల నాయుడును ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

అనుమతుల్లేకుండా మట్టి తరలింపు

విశాలాంధ్ర - బుచ్చియ్యపేట: ఒకవైపు చెరువులకు పూర్వ వైభవం తీసుకురావాలని ప్రభుత్వం కోట్ల ప్రజాధనం వెచ్చించి ప్రజలకు ఉపాధిని కల్పిస్తూ వారికి పని ఇస్తూ వలసలను నివారించాలనే సంకల్పంతో నాటి గొలుసు కట్టు చెరువులను అభివృద్ధి చేస్తుంటే బుచ్చయ్య పేట మండలంలో పెదపూడి గ్రామంలో కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం చెరువుల మనుగడను ప్రమాదంలో పడేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే కొందరు చెరువులోని మట్టిని తరలించుకుపోయి సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా ఇరిగేషన్ అధికారులు చోద్యం చూస్తుండడంపైన విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చిన్న నీటిపారుదల నిబంధనల ప్రకారం చెరువు కట్టకు పది మీటర్ల దూరం వరకు కనీసం పూడిక తీత పనులు చేయడం కూడా నేరం. అలాంటిది చెరువు గర్భంలో అడ్డు అదుపు లేకుండా ఎక్కడపడితే అక్కడ వారికి నచ్చినట్లుగా పెద్ద పెద్ద గోతులుగా పెట్టి మట్టిని తరలించుకుపోతుండడంతో ఉపాధి హామీ కూలీలకు రాబోయే రోజుల్లో పని కూడా దొరికే పరిస్థితి లేదని, వర్షాకాలంలో ఈ గోతులలో నీళ్లు నిండి ప్రజలకు, పశువులకు ప్రమాదం పొంచి ఉంటుందని, ప్రతిరోజు సుమారు 200 మంది ఉపాధి హామీ కూలీలుగా పని చేస్తున్నప్పటికీ వారిని వేరే చోట పనిచేయిస్తూ ఎటువంటి అనుమతి తీసుకోకుండా ప్రభుత్వ ఆధీనంలోని చెరువులో నుంచి కొందరు మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ఈ చెరువు కింద ప్రస్తుతం ఆయకట్టు చాలా ఉంది. సుమారు 70 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ పెదపూడి పెద్ద చెరువు అని పిలవబడే ఈ చెరువును గత ప్రభుత్వాలు ఉత్తరాంధ్ర సుజల స్రవంతిలో భాగంగా పెదపూడి రిజర్వాయర్‌గా అభివృద్ధి పరచి రైతులకు మేలు చేయాలని ఆలోచనతో ఉంది. ఈ నేపథ్యంలో గ్రామంలోని ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన వారు కంచె చేను మేసింది అనే చందంగా తన సొంత భూములకు ఎటువంటి అనుమతులు లేకుండా కొద్ది రోజుల నుండి జెసిబి సహాయంతో సుమారు పది ట్రాక్టర్లతో యదేచ్ఛగా మట్టిని తరలిస్తూ ఉన్నప్పటికీ సంబంధిత శాఖ వారు గానీ, రెవెన్యూ సిబ్బంది గానీ, ఇరిగేషన్ సిబ్బంది గానీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. అంతేగాక గ్రామంలో ఎవరైనా కంప్లైంట్ పెడితే వారిని వారి కుటుంబ సభ్యుల్ని అధికారాన్ని అడ్డుపెట్టుకొని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇటువంటి అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రభుత్వ పాఠశాల గోడలపై బిజెపి ఎన్నికల ప్రచార పోస్టర్

పీక్‌లో బిజెపి ప్రచార పైశాచికం

ఎన్నికల అధికారులు ఏం చేస్తున్నట్లు...?

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: బిజెపి ప్రచార పైశాచికం పీక్‌లోకి వెళ్లిపోయింది. బరితెగించి ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తూ ఎన్నికల అధికారుల అధికారాలనే సవాల్ చేస్తూ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. గడిచిన 45 రోజులుగా బిజెపి గుర్తు కమలం పువ్వు ను పోలివుండే వస్తువులను ఓటర్లకు పంపిణీ చేస్తూ ప్రలోభాలకు గురి చేస్తున్నారు. వీటిపై అనేకమంది ఫిర్యాదులు చేసిన ఎన్నికల అధికారులు నేటికీ చర్యలు తీసుకోలేదు.. అంతేకాకుండా అనుమతులు లేకుండా ప్రచారాలు, వాహనాలు, ఉపాధి హామీ కూలీలకు ట, టిఫిన్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేస్తూ వారిని ప్రలోభాలకు గురిచేస్తున్నారు. రోడ్డు షోలు, సభలు, ర్యాలీల పేరుతో వ్యాన్లు, ఆటోలలో, బైకులలో ప్రజల్ని తరలిస్తూ వారికి నగదు, భోజన సదుపాయం, వాటర్ బాటిల్స్, స్నాక్స్ లతోపాటు ఆటోలకు, వ్యాన్లకు, బైక్ లకు రవాణా చార్జీలు ఇచ్చి మరి ప్రజలు తరలిస్తున్నారు. వీటిపై కూడా ఎన్నికల అధికారులు పూర్తిస్థాయిలో దృష్టి సారించలేదని ఆరోపణ సైతము ఉన్నాయి. వీటన్నిటినీ పక్కకు తోచి బరితెగింపే అలవాటుగా చేసుకున్న బిజెపి నాయకులు అనకాపల్లి మండలంలోని మొండిపాలెం ప్రభుత్వ పాఠశాల గోడలకు ప్రధాని మోడీ ఫోటోతో ఉన్న పోస్టర్స్‌ను అంటించి దిగజారుడు రాజకీయాలకు దిగిపోయారని ఆ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి అతిక్రమణలు జిల్లాలో జరుగుతున్నప్పటికీ ఎన్నికల అధికారులు పట్టించుకోక పోవడంపై అనుమానాలు సైతం ప్రజల వ్యక్తం చేస్తున్నారు.

మీ ఓటు భవిష్యత్‌తరాల కోసమే

లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బాబ్జి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో మీరు వేసే ప్రతి ఓటు భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలని అటువంటి గొప్ప నాయకులకు మీరు ఓటు వెయ్యాలని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి పిలుపునిచ్చారు. గురువారం అనకాపల్లి మండలం మాకవరం ఉపాధి హామీ పథకం రైతులతో మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయాలు గాడి తప్పిపోయిన తీరుని ప్రజలకి వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రంలో చేసిన సంక్షోభంను ప్రజలు పట్టించుకోకుండా పథకాలు కోసం ఆలోచించడం వలన జరుగుతున్న ప్రమాదాన్ని ప్రజల ముందు ఉంచారని, పరిశ్రమలూ లేక యువతకి ఉపాధి అవకాశాలు లేక సహజ వనరులను ప్రభుత్వం దోచుకొని ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు అనవసర పథకాలను ప్రకటించడం ప్రజలను గందరగోళం లోనికి నెట్టెయ్యడమేనని భీశెట్టి అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోయిందని రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే బీజేపీ, తెలుగుదేశం, జనసేన పార్టీల కూటమిని ప్రజలు గెలిపించాలని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బల పర్చిన అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి కొణతాల రామకృష్ణని ప్రజలు గెలిపించాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి కోసమే లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ కూటమికి మద్దతు ప్రకటించారని, ప్రధాని మోడీ మద్దతు చంద్రబాబు అనుభవం పవన్ కల్యాణ్ చొరవ రాష్ట్రానికి అవసరమని భీశెట్టి బాబ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొయ్య భవాని, తెలుగుదేశం నేత మొయ్య నూకరాజు, జనసేన నేత సకలా గోవిందరావు, లోవరాజు, కొలసాని రమణ తదితరులు పాల్గొన్నారు.

బ్రదర్ అనిల్ ఆశీర్వాదాలు తీసుకున్న జగతా, వేగి

విశాలాంధ్ర - చోడవరం: జాతీయ కాంగ్రెస్ పార్టీ చీఫ్ వై.ఎస్.షర్మిల రెడ్డి భర్త బ్రదర్ అనిల్ ఆశీర్వాదాలను ఇండియా కూటమి అనకాపల్లి ఎం.పి అభ్యర్థి వేగి వెంకటేష్, చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి జగతా శ్రీనివాసరావులు పొందారు. పెందుర్తి నియోజకవర్గం సుజాత నగర్‌లో గురువారం జరిగిన అనకాపల్లి జిల్లా చర్చి ఫాదర్స్ సమావేశానికి వచ్చిన బ్రదర్ అనిల్‌ను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కలిశారు. బ్రదర్ అనిల్‌ను కలిసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల్లో రామారావు, జగతా శ్రీనివాసరావు, వేగి వెంకటేష్‌లున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం బ్రదర్ అనిల్ ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు.

వైసీపీ యూత్ లీడర్ జనసేనలో చేరిక

విశాలాంధ్ర - పరవాడ: మండలంలోని వాడచీపురుపల్లి పంచాయతీ పరిధి గొరుసువానిపాలెం గ్రామానికి చెందిన గ్రామ వైసీపీ యూత్ లీడర్ వెంపాడ శ్రీనివాసరెడ్డి తన అనుచరులతో కలిసి జనసేన పార్టీలో చేరారు. పెందుర్తి నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబు ఆయనకు జనసేన కొండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి అభ్యర్థుల గెలుపుకు కృషిచేయాలని ఈ సంధర్భంగా శ్రీనివాసరెడ్డికి పంచకర్ల రమేష్‌బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాస్‌కాసులు, రూరల్ జిల్లా కార్యదర్శి బుగిడి రామగోవిందరావు, రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసి నాయుడు, వాడచీపురుపల్లి ఉప సర్పంచ్ కూండ్రపు శ్రీను, నాయకులు వెలుగుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని పి.ఎల్. పురం సమీపంలో ఉన్న జగనన్న కాలనీలో వైసిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు లకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి లంక సూర్యనారాయణ, జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, జగతా శ్రీను, పట్టణ అధ్యక్షులు ధనిశెట్టి సత్య మహేష్, తుమ్మలపల్లి సతీష్, కేసనకుర్తి సత్తిబాబు, కొసిరెడ్డి నాగసూరి తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ప్రచారం

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలో గునుపూడి గ్రామంలో పాయకరావుపేట నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అనిత ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజాగళం యాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనిత వ్యవసాయ కూలీలు, రైతాంగాన్ని కలిశారు. అనిత టీడీపీ అధికారంలోకి వచ్చాక చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి, వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ గారు గుర్తు కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో పెద్దఎత్తున టీడీపీ, జనసేన బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధికి కృషి చేసే నాయకులను ఎన్నుకోండి

విశాలాంధ్ర - దేవరాపల్లి: మండల ప్రధాన కేంద్రంలో సీపీఐ సర్వసభ్య సమావేశం జరిగింది. దేవరాపల్లి మండల సిపిఐ కార్యదర్శి గరికిన రాజు మాట్లాడుతూ భారతదేశం అన్ని మతాల సమ్మేళనం అని కేవలం హిందూ మతానికే ప్రాధాన్యత ఇస్తున్న బిజెపిని ఓడించాలని, ప్రతి ఒక్కరూ తన ప్రాథమిక హక్కు అయిన ఓటు వినియోగించుకొని బీజేపీ నుండి దేశాన్ని కాపాడు కోవాలన్నారు. ఉత్తరాంధ్రకు అన్యాయం చేసిన పాలకులను ఓడించి, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా సాధనతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని, ప్రత్యేక హెూదా కోసం పాటుపడిన నాయకులను ఎన్నుకోవాలని, ఓటు అనే ఆయుధంతో నిజాయితీపరులు, మంచి భావాలు కలిగిన రాజకీయ పార్టీల అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.దేవ,ఈశ్వరరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

జనం మెచ్చిన నాయకుడు జగన్...

జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లి బాబు

విశాలాంధ్ర - కశింకోట: సంక్షేమం, అభివృద్ధి కలయికతో జగన్మోహన్ రెడ్డి చేసిన పాలన జనామోదం పొందిందని వైసీపీ జిల్లా పార్టీ అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు పేర్కొన్నారు. కశింకోట వైసిపి కార్యాలయం లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైనాట్ 175 అన్న జగన్ మాట జనం నిజం చేయబోతున్నారని అన్నారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి ఎక్కడ అన్న ప్రతిపక్షాలకు చెబుతున్న సమాధానం ఎంఎస్ఎంఈ ద్వారా 20,00000ల మందికి ఉపాధి కలిగిందన్నారు. అప్పులు అప్పులు అన్న మీ ప్రభుత్వ పాలనలో మీరు చేసిన అప్పులు కన్న వైసిపి ప్రభుత్వంలో చేసిన తప్పులు చాల తక్కువ ఒక సారి గణంకాలు చూసుకోండి. అవినీతి అంటని ప్రభుత్వం కేవలం వైసిపి అన్నారు. ఇక అనకాపల్లి అభివృద్ధి గతం లో కొణతాల రామక్రిష్ణ అని చెబుతున్న మీకు తెలియదా అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తండ్రి దివంగత నేత రాజశేఖరరెడ్డి అన్నారు.

కూటమి ఎంపి అభ్యర్థి కోసం ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది అన్నారు. అదే మన ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ యువకుడు విద్యావంతుడని రాజకీయ అనుభవం ఉన్న కుటుంబం నుండి వచ్చి ప్రజా సేవ చేయాలనే సంకల్పంతో యోధన యోధులను ఎదుర్కొంటున్నాడని ఆ యువకుడు ను ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

అదేవిధంగా ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు ఎంతటి ఉన్నత పదవుల్లో వున్న ఉప ముఖ్యమంత్రి అయిన సామాన్యులతో సామాన్య జీవితం గడిపే వ్యక్తి అని అలాంటి వ్యక్తి మన ఎంపీ అయితే మన అందరివాడు అవుతాడు అన్నారు. కశింకోట అభివృద్ధి అమర్ చేతుల మీదగా కోట్ల రూపాయలతో జరిగిందని మరలా జరగవలసిన పనులు చాలా ఉన్నాయని వైసీపీ ప్రభుత్వం వస్తే భరత్ ఎమ్మెల్యే అయితే ఆ పనులు పూర్తి అవ్వడం ఖాయమని ఆయన అన్నారు. ఓటర్లు విజ్ఞులని ఒక్కసారి భరత్ కు అవకాశం ఇవ్వాలని అదేవిధంగా ముత్యాల నాయుడు ను గెలిపించాలని మరోసారి అభ్యర్థించారు.

జోరుగా కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలో దార్లపూడి గ్రామంలో పాయకరావుపేట కాంగ్రెస్ అభ్యర్థి బోనీ తాతరావు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురువారం గ్రామంలోని ఉపాధి హామీ పథకం కూలీలు పలువురు ఓటర్ల ను కలిసి కాంగ్రెస్ పార్టీ గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతు రుణమాఫీ ఉపాధి కూలీలకు కనీసం 400 రూపాయలు వేతనం కేజీ టు పీజీ ఉచిత విద్య పెన్షన్ పెంపు ఇల్లు లేని వారికి ఐదు లక్షల రూపాయలతో నిర్మాణం వంటి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థుల ఓటు వేసి ఇండియాకూటమిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉమ్మిడి గోవిందు పాల్గొన్నారు.

పంచాడ సురేష్‌పై నిషేధం ఎత్తివేత

విశాలాంధ్ర - చీడికాడ: ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఆదేశాల మేరకు ఎల్బీ పట్నం గ్రామానికి చెందిన వైసీపీ గ్రామ సీనియర్ నాయకులు పంచాడ సురేష్‌పై నిషేధం ఎత్తివేసామని వైసీపీ మండల అధ్యక్షుడు గొల్లవిల్లి రాజబాబు అన్నారు. గతంలో సురేష్ పార్టీ నుండి సస్పెండ్ కావడంతో గ్రామం లోని కార్యకర్తలు, నాయకులతో చర్చించి తిరిగి పార్టీలోకి చేర్చుకున్నామన్నారు.

ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు గెలుపునకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

పోలీసుల వాహనాలు తనిఖీ

విశాలాంధ్ర - యస్.రాయవరం :ఎన్నికల్ల నేపథ్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. అడ్డరోడ్డు చెక్ పోస్టు వద్ద తనిఖీలు సంబంధించి ప్రత్యేక పోలీసు అధికారి పరిశీలించారు.

కూటమి పార్టీల నాయకులు ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - పాయకరావుపేట: కూటమి పార్టీల నాయకులు పట్టణంలోని పలు కాలనీల్లో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనిత, ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్‌లకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షులు పెదిరెడ్డి శ్రీను, యాళ్ల వరహాల బాబు, మజ్జూరి నారాయణరావు, గూటూరు శ్రీనివాసరావు, పల్లా విలియం కేరి, పెదిరెడ్డి నాగ వెంకటరమణ, గుల్లా నాగరాజు, వేములపూడి అప్పారావు, చిరుకూరి పేర్రాజు, బోడపాటి శ్రీను, ముంజులూరి దుర్గాప్రసాద్, ఆచంట దొర, గొల్లపల్లి నాగు, శివలంక నాగమల్లి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులదే కీలక పాత్ర

జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టరు జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి అన్నారు. గురువారం ఆయన ఎస్.పి. కె.వి.మురళీ కృష్ణ తో కలసి జిల్లాలో చోడవరం, మాడుగుల, నర్సీపట్నం, పాయకరావు పేట, ఎలమంచిలి నియోజకవర్గ కేంద్రాలలో జరుగుతున్న సెక్టార్ అధికారుల శిక్షణా కార్యక్ర మాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెక్టార్ అధికారులకు మినిస్టీరియల్ అధికారాలు ఉంటాయన్నారు. స్ట్రాంగ్ రూమ్ ల నుండి ఈవీఎంలు, ఇతర పోలింగ్ సామగ్రి పోలింగ్ సిబ్బందిని తీసుకు వెళ్లడం మొదలు, పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసి తిరిగి వారిని సరంజామాతో సహా రిసిప్షన్ కేంద్రాలకు సురక్షితంగా తీసుకు వచ్చే వరకు సెక్టార్ అధికారు బాధ్యత వహించాలన్నారు. రూట్ ఆఫీసర్ల సహకారంతో పోలింగ్ సిబ్బందిన బూత్ లకు చేర్చడం, వారికి అనువైన పరిస్థితులను కల్పించడం చేయాలన్నారు. అంతే కాకుండా మార్గమధ్యంలో ఎటువంటి ఇబ్బందులలు ఏర్పడినా వెంటనే పరిష్కరిచాలన్నారు. సెక్టార్ అధికారులకు వారి పరిధిలో నున్న ప్రదేశాలు, గ్రామాలలో గల వాతావరణ, రాజకీయ, శాంతి భద్రతల పరిస్థితి క్షుణ్ణంగా తెలిసి వుండాలన్నారు. పోలింగ్ సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. ప్రజలను, సిబ్బందిని సంయమనంతో ప్రోత్సాహించాలన్నారు.

పోలింగ్ కు అనువైన పరిస్థితులను కల్పించడం తగు జాగ్రత్తలను తీసుకుంటా పోలీసులకు సమాచారం అందించి పరిస్థితులను చక్కదిద్దాలన్నారు. పోలీసు సూపరిం టెండెంట్ కె.వి. మురళీకృష్ణ మాట్లాడుతూ సెక్టార్ అధికారులు ముందుగా ఆయా ప్రాంతాలను పరిశీలించి పోలీసు వారికి తగిన సమాచారం అందించాలన్నారు. ఎపుడైనా ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినపుడు తగు సూక్ష్మబుద్ధితో వ్యవహరిం చవలసి వుంటుందన్నారు. సెక్టార్ అధికారికి పోలీసు వారు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటారని చెప్పారు.

అనవసర భయాలు లేకుండా పోలింగు సిబ్బందికి ధైర్యం కల్పిస్తూ ముందుకు నడిపించాలన్నారు. ఈ సమావేశాలలో నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, తాశీల్దార్లు, డిటిలు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దళితులకు తీరని అన్యాయం చేసిన జగన్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దళితులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీరని అన్యాయం చేశారని అందుకే జగన్మోహన్ రెడ్డి ఓటమికి రాష్ట్ర వ్యాప్తంగా మాలమహానాడు, దళిత సేన, ప్రజా సంఘాలతో కలసి కృషి చేస్తున్నామని రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు పాల్తేటి పెంటరావు పిలుపునిచ్చారు. గురువారం అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో దళిత, ప్రజా సంఘాల నేతలతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ ఒక్క చాన్స్ అని చెప్పిన జగన్మోహన్ రెడ్డి మాటలు నమ్మి రాష్ట్రంలోని దళితులు మోసపోయారని డాక్టర్ సుధాకర్‌ని అమానుషంగా పొట్టన పెట్టుకున్నారని, ఎమ్మెల్సీ అనంత బాబు ఒక దళితుడ్ని చంపి డోర్ డెలివరీ చేస్తే ముఖ్యమంత్రిలో కనీసం చలనం లేదని 28 పథకాలు రద్దు చేసి దళిత యువత పొట్ట కొట్టారని, అటువంటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పదవిలో కొనసాగే అర్హత లేదని పెంటరావు మండిపడ్డారు. రాష్ట్రంలో దళిత ఎమ్మెల్యేలకి కూడా గౌరవం లేదని, దళిత బిడ్డలకు కనీస ఉపాధి లేని పరిస్థితి నెలకొందని, రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని బీజేపీ, తెలుగుదేశం, జనసేన కూటమికి మద్దతు పలికామని అనకాపల్లి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ గెలుపు ఉత్తరాంధ్ర అభివృద్ధికి చాలా అవసరమని గతంలో కొణతాల చేసిన అభివృద్ధి ప్రజలు మరిచిపోలేదని,

ఉత్తరాంధ్ర ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన గొప్ప నేతగా ప్రజల్లో మంచి పేరుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో దళిత సేన నక్కెళ్ల నాగమణి, వసంతం అప్పారావు, పావడ కామరాజు, జనసేన నాయకులు మెడిది ఈశ్వరరావు, తెలుగుదేశం నాయకులు మెడిది భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం, అంబేద్కర్ రాజ్యాంగ పాలన రాష్ట్రంలో అమలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం, అంబేద్కర్ రాజ్యాంగ పాలన రాష్ట్రంలో అమలు జరుగుతున్నాయని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. మండలంలోని ఈదటం, చినకందిపూడి, అరట్లకోట, పాల్మాన్ పేట, కుమారపురం గ్రామాల్లో ఇంటింటి తిరుగుతూ ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామాల్లో మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కంబాల జోగులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి, అమలు జరిగిన సంక్షేమ పథకాలు చూసి ప్రజలు ఓటు వేయాలని కోరుతున్నారు. దేశంలో ఇతర రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ ను ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. అవినీతి లేని పాలన సాగిస్తూ, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. విద్య, వైద్యం కోసం కోట్లు ఖర్చు చేశారని తెలిపారు.

ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకుల అడ్డుకుంటున్నారని ఆరోపించారు. జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్, వైసీపీ మండల అధ్యక్షులు చిక్కాల రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ ప్రభంజనాన్ని ఎన్ని కూటములు వచ్చినా అడ్డుకోవడం కష్టమన్నారు. వైసిపి ప్రభుత్వంలో పథకాల రూపేణా లబ్ధి పొందిన ప్రజలందరూ వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేసి రుణం తీర్చుకోడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కూటమి నాయకులు అమలు కాని మేనిఫెస్టోలు ఎన్ని పెట్టిన ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లంక సూర్యనారాయణ, ధనిశెట్టి బాబురావు, కోడా కోటేశ్వరరావు, మోసా అప్పలరాజు, గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మీ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించి ఓటు వేయండి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: తూర్పు నియోజకవర్గంలో "మేము సిద్ధం మా బూత్ సిద్ధం" సభ కార్యక్రమం స్థానిక 18వ వార్డ్ ఎంవిపి కాలనీ అప్పుఘర్ వద్ద గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి విశాఖ తూర్పు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం వి వి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుటూ ఈరోజు అప్పుఘర్, ఎంవిపి కాలనీ లో ఈ సిద్ధం సభలో ప్రజలు పాల్గొనడం ఆనందదాయకమన్నారు. ఇప్పటికీ ఈప్రాంతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ముఖ్యంగా రోడ్లు డ్రైనేజీలు ఆలయాల ఆధునికరణ కళ్యాణ మండపాలు ఆధునికరణ చేశామన్నారు. కార్యక్రమానికి ముందుగా వార్డులో గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు.ఏపీ సీఎం జగనన్న తన సుదీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన 100 శాతం హామీలు నెరవేర్చి ఈరోజు చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. విద్య వైద్య రంగాలలో ఎన్నో పెను మార్పులు చేసి ఈరోజు రాష్ట్రంలో ఎంతో విద్యాభివృద్ధికి జగనన్న ఎంతో కృషి చేశారన్నారు. ఈ ప్రాంతంలో గడిచిన రోజుల్లో పాదయాత్ర చేసి ఎన్నో సమస్యలు గుర్తించానన్నారు. అదేవిధంగా రానున్న రోజులలో మరల ఏపీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగనన్న పాలనలో పక్క గృహ కల్పనకు కృషి చేస్తానన్నారు. తూర్పు నియోజవర్గంలో రామకృష్ణ బాబు మూడు పర్యాయాలు గెలిచి తన మద్యం

షాపులు వ్యాపార అభివృద్ధికి దోహద పడి ప్రజలకు ఏ విధమయిన అబిరుద్ది చేయలేదన్నారు. మీ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే నాయకుల్ని ఎన్నుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

విశాఖ ఎంపీగా, గాజువాక ఎమ్మెల్యేగా తాను గెలవడం ఖాయం

విశాలాంధ్ర -విశాఖ సిటీ: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విశాఖ ఎంపీ అభ్యర్థిగా, గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజాశాంతి పార్టీ తరఫున పోటీ చేస్తున్న ఆ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కే ఏ పాల్ తన గెలుపు పై ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుంది అన్నారు. మద్యపానం నిషేధం చేస్తానని ప్రగల్భాలు పలికిన సీఎం జగన్మోహన్ రెడ్డి నాసిరక మద్యం అమ్ముతూ యువతను పాడు చేస్తున్నారని

ఆరోపించారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం , విశాఖ అభివృద్ధి కోసం ఎం పీ గా తనను గెలిపించాలన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తాను అన్నారు. స్టీల్ ప్లాంట్ అమ్మడానికి వీలు లేదు అని హై కోర్టు నుంచి స్టే తెచ్చామని తెలిపారు.స్టీల్ ప్లాంట్ కు 8 వేల కోట్లు ధన సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. విశాఖ అభివృద్ధే తన ధ్యేయం. విశాఖను దోచుకున్న వారు మళ్ళీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముందుకు వచ్చారు. తాను గెలిస్తే పది రత్నాలు అమలు చేస్తాం. టిడిపి ఎం పి అభ్యర్థి భరత్, వైసిపి ఎం పి అభ్యర్థి ఝాన్సీ కి ఓట్లు వేసి వృథా చేయొద్దు. ప్రజలు కుండ గుర్తు మీద ఓట్లు వేయాలి అని కోరారు. టీడీపీ, వైసిపి దోచుకున్న పార్టీలు అని విమర్శించారు. వైసీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీకి రెండు లక్షల ఓట్లు, టిడిపి ఎంపీ అభ్యర్థి భరత్ కి మూడు లక్షల ఓట్లు వస్తాయని, తాను ఎనిమిది లక్షల ఓట్లతో గెలుస్తానని చెప్పారు.

మద్యం సీసాలు, నాటు సారా స్వాధీనం

విశాలాంధ్ర - పరవాడ: అక్రమంగా మద్యం తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులపై పరవాడ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. సీ.ఐ ఎస్.బాల సూర్యారావు తెలిపిన వివరాల ప్రకారం. నాయుడుపాలెం, పెదతాడి, తానాం గ్రామాలకు చెందిన కోరంగి పైడిరాజు, జుత్తుక నాగేశ్వరరావు, దుంగల నాయుడు అనే ముగ్గురు ప్రభుత్వ మద్యం దుకాణాల వద్ద మద్యం కొనుగోలు చేసి తీసుకు వెళ్తుండగా ఎస్ఐ టి.మల్లేశ్వరరావు దాడి చేసి పట్టుకున్నారు. ఇందులో కోరంగి పైడిరాజు వద్ద రూ.3060 విలువ గల 20 (180 ఎం.ఎల్) మద్యం సీసాలు, జుత్తుక నాగేశ్వరరావు వద్ద రూ.2295 విలువ గల 15 (180 ఎం.ఎల్) మద్యం సీసాలు, దుంగల నాయుడు వద్ద రూ.4131 విలువ గల 8 (750 ఎం.ఎల్) మద్యం సీసాలు పట్టుబడ్డాయి. మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని ఆ ముగ్గురిపై కేసు నమోదు చేపినట్లు సీఐ తెలిపారు. అలాలే ఈ దాడుల్లో తానాంలో నివాసం ఉంటున్న ఏడిస్సాకు చెందిన జె.కౌసల్య రూ.1200 విలువ గల 4లీటర్ల నాటు సారా తరలిస్తూ పట్టుబడ్డారన్నారు. నాటు సారాను స్వాధీనం చేసుకుని కౌసల్యపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

అనుమతులు లేని వాణిజ్య నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి

డీపీఓకు ఫిర్యాదు

విశాలాంధ్ర - అచ్యుతాపురం: అనుమతులు లేకుండా నిర్మిస్తున్న వాణిజ్య నిర్మాణ పనులను వెంటనే నిలుపుదల చేయించాలని గురువారం డీపీఓ కార్యాలయంలో కే.మహాలక్ష్మి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో అధికారులకు ఇచ్చిన ఫిర్యాదులో ఆమె మాట్లాడుతూ అచ్యుతాపురం నుంచి అనకాపల్లి రోడ్డు మార్గం, నాలుగు రోడ్ల కూడలికి సమీపం సర్వే నెంబరు 84-6 ఆనుకుని మల్ల నవీన్ కిరణ్ వాసు వ్యక్తి సెల్లార్‌తో కూడిన కమర్షియల్ భవన నిర్మాణం చేపట్టారన్నారు. వీఎమ్మార్డీఏ నిబంధనల ప్రకారం కమర్షియల్ భవన నిర్మాణం కోసం వీఎమ్మార్డీఏ నుండి అనుమతులు తీసుకోవాలని నిబంధన ఉన్నప్పటికీ, నిబంధనలు ఏవీ పాటించకుండా ఏకపక్షంగా నిర్మాణం చేయు చున్నారని, సెల్లార్ కోసం గొయ్యి త్రవ్వేటప్పుడు, నిర్మాణం చుట్టూ ఉన్న భవనాల పైపున నిబంధనలు మేరకు కొంత స్థలాన్ని విడిచి పెట్టాల్సి ఉందన్నారు. సెట్ బ్యాక్, పార్కింగ్ కోసం, రోడ్డు మార్జిన్ కూడా విడిచి పెట్ట లేదని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. నా భూమి హక్కును కలిగి వున్న మోసయ్యపేట పంచాయితీ, సర్వే నెంబరు 84-6 లో సదరు వ్యక్తికి ఎటువంటి భూమి హక్కు లేనప్పటికీ, అక్రమంగా నా భూమిలోనికి చొరబడి, నా స్థలంలో కూడా గొయ్యి త్రవ్వి, నా స్థలాన్ని ఆక్రమించుకోవాలనే దురుద్దేశంతో నిర్మాణం చేస్తున్నా రన్నారు. నా భూమి ఆక్రమణను అలాగే అక్రమ నిర్మాణాన్ని పలుమార్లు అడ్డుకునే ప్రయత్నం చేశామన్నారు. అంగ, అర్థబలంతో మా మీద దాడి చేసి బల ప్రయోగంతో దౌర్జన్యంగా, సర్వే నెంబరు 84-6 కొంత భాగాన్ని ఆక్రమించాడనీ, ఈ దాడిలో నా కుమారుడు గాయపడగా ఏప్రిల్ 5న అచ్యుతాపురం సిఐ వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేశారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఈ సందర్భాన్ని ఉపయోగించుకుని ఆది, సోమవారాలలో ఆర్సిసి స్లాబ్ వెయ్యటానికి పనులు శరవేగంగా చేస్తున్నారు. ఈ వాణిజ్య నిర్మాణంపై పలుమార్లు మోసయ్యపేట పంచాయతీ సెక్రెటరీ, వి ఎం ఆర్ డి ఏ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు డిపిఓ దృష్టికి తీసుకువచ్చారు. సదరు విషయమై సత్వరమే విచారణ జరిపి, తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆ ఫిర్యాదులో మహాలక్ష్మి కోరారు.

ప్రభుత్వ దుకాణాల్లో మద్యం నిల్.... పాన్ షాపులు, బ్లాక్‌లో ఫుల్ .....?

విశాలాంధ్ర - చోడవరం: అనకాపల్లి జిల్లా చోడవరంలో ప్రభుత్వ దుకాణాల్లో మద్యం లేదంటూనే, పక్కనే ఉన్న చిన్న పాన్ షాపుల్లోను, బ్లాక్‌లోను అధిక ధరలకు మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని, వీటిపై కనీసం పట్టించుకునే నాథుడే కరువ య్యాడని, మద్యం ప్రియులు ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల నెపంతో బ్లాక్ మార్కెట్‌కు ప్రభుత్వ మద్యం ను తరలిస్తూ వెలుతురు వుండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే చందంగా దుకాణాల్లో పని చేసే వాళ్ళు జేబులు నింపుకుంటున్నారు. బ్లాక్ లో బాటిల్ మీద పది నుండి యాభై, వంద ఆపైన లాభానికి అమ్మి నల్ల వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. ఎలక్షన్ కోడ్ నిబంధన వల్ల ప్రతి షాపుకు లిమిట్ పెట్టడం వల్ల లిమిట్ పెట్టిన దానిలో 70 శాతం ప్రభుత్వ మద్యం బ్లాక్ మార్కెట్ కు తరలిపోతోంది. రోజు వారీ సివిల్ పనులు చేసే వారు, వ్యవసాయ కార్మికులు, మద్యం ప్రియులు ప్రభుత్వ దుకాణాల్లో మద్యం దొరకపోవడంతో బ్లాక్‌లో అదనంగా డబ్బు ఇచ్చి కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడటంతో రోజంతా కష్టపడిన సొమ్మంతా నల్ల వ్యాపారులు దోచుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. చోడవరంలో బ్లాక్‌లో విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నను, అధికారులు ఇటువైపు కన్నెత్తి కూడా చూడకుండా ఉన్నారన్నారు. ప్రతీ నెల అధికారులకు ముడుపులు అందుతుండటంతో ప్రజా ఆరోపణలు గాలికి వదిలేస్తున్నారని మద్యం ప్రియులు ఆరోపి స్తున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, నల్ల బజారుకి ప్రభుత్వ తరలి పోకుండా, మద్యం షాపు ఉద్యోగస్తులు, మీద బ్లాక్ వ్యాపారస్తుల మీద చర్యలు తీసుకోవాలని మద్యం వినియోగదారుల సంఘం, వలు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

టిడిపిలో చేరికలు

విశాలాంధ్ర - నక్కపల్లి: పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి టిడిపి ,జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వంగలపూడి అనిత విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని చీడిక గ్రామానికి చెందిన 30 కుటుంబాలు మద్దతు తెలిపారు. ఈ మేరకు గురువారం క్రిష్ లేఔట్ వద్ద ఉన్న అనితమ్మ ఇంటి వద్ద ఉన్న పార్ట

కార్యాలయంలో అనితమ్మను కలిసి మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో మొకముడిగా కుటుంబాలతో సైతం పార్టీలో చేరారు. రాజులమ్మ నాయకత్వంలో పార్టీలో చేరేందుకు ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి పార్టీ కండువా చేసి అనితమ్మ పార్టీలోకి ఆహ్వానించారు. మీ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు తన గెలుపుకు కృషి చేయాలని కోరారు.

అభివృద్ధి కూటమితో సాధ్యం

విశాలాంధ్ర - యస్.రాయవరం : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి తో అభివృద్ధి, సంక్షేమం సాధ్యం అని పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థిని వంగలపూడి అనిత అన్నారు. గురువారం మండలంలో దార్లపూడి, లింగరాజుపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తమకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వై. వినోద్ రాజు, మండల టిడిపి అధ్యక్షులు అమలకంటి అబద్ధం, టిడిపి సీనియర్ నాయకులు నల్లపరాజు వెంకటరాజు, దండు అచ్యుతరామరాజు, గోపరాజు తదితరులు పాల్గొన్నారు.

అప్పారావు పార్టీ మార్పుతో వైసీపీకీ నష్టం లేదు

విశాలాంధ్ర - చీడికాడ: యర్ర అప్పారావు పార్టీ మారడం వలన వైసీపీకి వచ్చిన నష్టం ఏమీ లేదని విశాఖ డెయిరీ డైరెక్టర్ శిరంరెడ్డి సూర్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని కార్యకర్తలు, నాయకులతో గురు వారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు పదవి అప్పా రావు ఇచ్చి సముచిత స్థానం కల్పించారన్నారు. ఆయన వద్ద ఓటు బ్యాంకు లేదని పదవి వీడినంత మాత్రాన పార్టీకి వాటిల్లిన నష్టం ఏమి లేదని కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని కోరారు. గ్రామ కన్వీనర్ పరవాడ మహేష్ మాట్లాడుతూ ఆయనకు పార్టీలో కీలక పదవి ఇచ్చిన వాటిని నిలబెట్టుకోలేదని ఆయన వల్ల పార్టీకి నష్టమే తప్ప ఏనాడు లాభం చేకూరలేదన్నారు. పరవాడ అప్పారావు మాట్లాడుతూ పంచాయతీ పాల సంఘం ఎన్నికలలో ఆయన వ్యతిరేకంగా పనిచేసి తమ ఓటమికి కారణమయ్యారని ఆరోపించారు. ఈ కార్యక్ర మంలో పరువాడ రామారావు, సిమ్మెంట్ నాయుడు, పరువాడ ప్రసాద్, బూడి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

చురుగ్గా ఏలేరు కాలువ పూడికతీత పనులు

విశాలాంధ్ర - కశింకోట: ఏలేశ్వరం నుంచి విశాఖపట్నం నీరు సరఫరా చేస్తున్న ఏలేరు కాలువ పూడిక తీతు పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఎండాకాలం కావడంతో విశాఖపట్నం ప్రజలకు, స్టీల్ ప్లాంట్‌కు, ఎన్టీపీసీకి నీటి సరఫరా చేస్తున్న ఈ ఏలేరు కాలువ ఎక్కడ అక్కడ పూడిక పెరిగిపోవడంతో జీవీఎంసీ అధికారులు చొరవ తీసుకుని ఎక్కడికక్కడ మిషన్లు పెట్టి శరవేగంగా పనులు చేస్తున్నారు. అందులో భాగంగా తాళ్లపాలెం నుంచి కశింకోట వరకు మిషన్లతో ఎక్కడికక్కడ పూడిక తీత పనులు చేస్తున్నారు. దీనిపై జీవీఎంసీ అధికారులు మాట్లాడుతూ ఎక్కడికక్కడ కాలువ మధ్యలో పూడికపెరిగిపోయి నీటి సరఫరా సరిగా అవ్వకపోవడంతో, గమనించి ఎక్కడికక్కడ మిషన్లతో పూడిక తీత పనులు చేపడుతున్నామన్నారు. ఎండాకాలం అవడంతో ఎటువంటి త్రాగునీటి ఇబ్బంది లేకుండా ఈ పూడిక తీయడంతో విశాఖపట్నం ప్రజలకు త్రాగటానికి మంచినీరు ఇబ్బందులు లేకుండా అందుతుందని అన్నారు. ఏలేరు కాలువను శుభ్రం చేయడంతో, విశాఖపట్నం ప్రజలకు, ఇండస్ట్రీలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నీరు అందుతుందని, అధికారులకు ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

ఆలిండియా అంతర్ విశ్వ విద్యాలయాల పవర్ లిఫ్టింగ్ పోటీలకు డైట్ విద్యార్థి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: గత నెల 10న జెఎన్‌టియూ జీవి, విజయనగరం ఇంటర్ కాలేజియాట్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో స్థానిక దాడి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ విద్యార్థి ఏం.కే.లలితఈశ్వర్‌రావు సెకండియర్ ఎంటీఏ గోల్డ్ మెడల్ సాధించి, మే 20 నుండి 25 వరకు తమిళనాడు ఫిసికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, చెన్నైలో జరిగే అంతర్ విశ్వ విద్యాలయాల పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొంటున్నట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బి.సిహెచ్.శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థిని కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంతరావు, డీన్ అకాడమిక్స్ డాక్టర్ కే.పార్వతి, డీన్ అకాడమిక్స్ కోర్డ్నటోర్ కృష్ణ నాగ్ కళాశాల అధ్యాపక , అధ్యకేతర సిబ్బంది హర్షం తెలిపారు.

సేంద్రియ ఎరువుల వినియోగంపై అవగాహన

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని శిరిజాం గ్రామంలో శ్రీకాకుళానికి చెందిన కింజరాపు ఎర్రన్నాయుడు వ్యవసాయ కళాశాలలో బీఎస్సీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థినులు కే.రూప, పి.పావని, పవిత్ర, సృజన, ఆర్.వెంకటసాయిప్రసన్నలు సేంద్రియ ఎరువులపై అవగాహన కల్పించారు. సేంద్రియ ఎరువుల ఉపయోగం వలన వచ్చే లాభాలు గురించి రైతులకు వివరించారు.

కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

విశాలాంధ్ర - చోడవరం: కార్మిక, కర్షక సంక్షేమం, ఇందిరమ్మ రాజ్యం రావాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ను గెలిపించ వలసిందిగా ఇండియా కూటమి చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి జగతా శ్రీనివాసరావు ఓటర్లను కోరుతున్నారు. నియోజకవర్గం లోని రోలుగుంట మండలంలో వి.శరభవరం, వడ్డిప, కొంతలం, రత్నంపేట, బీ.బి.పట్నం, పెద్ద పేట, చటర్జీ పురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలన్నను, నియోజవర్గం అభివృద్ధి, గోవాడ సుగర్స్ రైతులు బాగుపడాలన్నను, రైతులకు రుణమాఫీ జరగాలంటే హస్తం గుర్తుకే ఓటేయాలని, ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం. నేత చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.